క్లుప్తంగా

మినుము విత్తనాల కొరత

పెదపారుపూడి: రెండో పంటగా చల్లిన మినుము వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నటంతో రైతులు మినుము విత్తనాల కోసం పరుగులు తీస్తున్నారు. దీంతో వ్యాపారులు రూ.9 వేలు పలికే బస్తాను సుమారు రూ.12 వేల వరకు అమ్ముతున్నారు. ప్రభుత్వం స్పందించాలని రైతులు కోరుతున్నారు.

నేలవాలిన అరటి తోటలు



తోట్లవల్లూరు : మిచాంగ్ తుపాను కారణంగా మండలంలో అరటి తోటలు కూడా నేలవాలాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో బుధవారం పొలాల్లో నీరు బయటకు పంపే పనుల్లో ఉన్నారు. అరటి తోటలను సంరక్షించేందుకు చర్యలు చేపట్టారు.

330 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం

తోట్లవల్లూరు: మండల ఉద్యానశాఖాధికారి చందు జోసఫ్ మండలంలోని పాములలంక, తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం గ్రామాలలో బుధవారం పర్యటించారు. తుపాను కారణంగా దెబ్బతిన్న అరటి, మిర్చి, బొప్పాయి పంటలను ఆయన సందర్శించారు. 330 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేసినట్లు చందు జోసఫ్ తెలియజేశారు.

ఆర్బీకేల ద్వారా మిల్లులకు..

మండలంలో ముంపునకు గురైన వరిపొలాలను ఎంఏవో జి.నాగేశ్వరరావు బుధవారం పరిశీలించారు. బొడ్డపాడు, చినపులిపాక, వల్లూరుపాలెం, గరికపర్రు గ్రామాలలో వర్షాలతో దెబ్బతిన్న వరి పైరును ఆయన సందర్శించారు. ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఏఈఓ లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలానికి ప్రధాన మురుగునీటి పారుదలకు మార్గమైనబుడమేరులో గుర్రపుడెక్క తొలగింపునకు చర్యలు చేపట్టారు. బుధవారం పుట్టగుంట, చేదుర్తిపాడు, ఒద్దులమెరక గ్రామాల్లో పొలాలను తహసీల్దార్ భవన్నారాయణ పరిశీలించారు. బుడమేరు వద్ద మేటవేసిన గుర్రపుడెక్కను తొలగిస్తున్నామన్నారు. దీని వలన వర్షపునీరు కొల్లేరుకు చేరుతుందన్నారు.

వరి పైరు రక్షణకు జాగ్రత్తలు

మండవల్లి: తుపాను కారణంగా వరి కోతలు కోయవలసిన పైరు రక్షణకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎంఏవో షేక్ జరీనా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలో 300 ఎకరాలు వరి కోతకు సిద్ధంగా ఉన్న పైరు నీట మునిగినట్లు తెలిపారు.

తాగునీటి పరీక్ష

కలిదిండి: మండలంలోని పడమటిపాలెం గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పీ అనూష గ్రామాల్లోని కుళాయిల ద్వారా వచ్చే తాగునీటికి బుధవారం పరీక్షలు నిర్వహించారు. అనూష మాట్లాడుతూ ప్రతి బుధవారం గ్రామాల్లో పర్యటించి నీటి కుళాయిల నుంచి వచ్చే నీటిని సేకరించి పరీక్షలకు పంపటం జరుగుతుందన్నారు. క్లోరిన్ టెస్ట్ చేయటం ద్వారా నీరు నలుపు రంగులో మారకపోతే నీటిని వినియోగించుకోవచ్చునని తెలిపారు.

డ్రెయిన్ బాగుచేయాలి

కలిదిండి: లాల్వా డ్రెయిన్, పోతుమర్రు కాలువలను యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు కోరారు. మండలంలో పొలాలను బుధవారం పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో దాదాపు 600 ఎకరాలు నీట మునిగాయన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, వెంకటాపురం సొసైటీఅధ్యక్షుడు పార్థసారధి, ఎంఏవో కే.విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో డ్రెయిన్లు బాగుచేయించాలి

ముదినేపల్లి రూరల్: వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వై.రామకృష్ణ మండలంలో ముంపునకు గురైన వరిపొలాలను బుధవారం పరిశీలించారు. స్థానిక ఎంపీడీవో పీ మల్లీశ్వరి, తహసీల్దార్ కే శ్రీనివాస్ సిబ్బందితో కలిసి చిన పాలపర్రు, ముదినేపల్లి గ్రామాల్లో ముంపు పొలాలను పరిశీలించారు. ఉపాధి హామీపథకం ఏపీవో బి.సత్యనారాయణకు సూచనలు చేశారు. ఉపాధి కూలీలతో కాలువలు బాగు చేయించాలన్నారు. మండవల్లి సబ్‌డివిజన్ ఏడీఏ జి.వెంకటమణి, ఏవో బి.వేణు మాధవ్, సహాయకులు పాల్గొన్నారు.

తేమశాతం చూడకుండా కొనుగోలు చేయాలి

కలిదిండి: రంగుమారిన ధాన్యాన్ని తేమ శాతం చూడకుండా కొనుగోలు చేయాలని మండలంలోని మిల్లర్లకు సీఈవో సుబ్బారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశంలో మాట్లాడారు. లాల్వా డ్రైన్, పోతుమర్రు కాలువలను బాగు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ వంశీ, కైకలూరు తహసీల్దార్ బి.మురళీకృష్ణ, ఎంపీడీవో దినతేజ్, డీఎల్‌పీవో చంద్రశేఖర్, ఈఆర్‌పీడీవో రాజారావు, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, వెంకటాపురం సొసైటీ అధ్యక్షుడు పార్థసారధి, మసిముక్కల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పంట రక్షణలో బిజీబిజీ

- తెరపి ఇచ్చిన వర్షం
- పొలాల్లోకి పరుగులు తీసిన రైతులు
- నీటిలో పనలు, వాలిన వరి సంరక్షణ పనుల్లో బిజీబిజీ
- అధికారుల అంచనాలు, నేతల పరామర్శలు



మల్లాయపాలెం పొలాల్లో నీరు బయటకు తరలిస్తున్న రైతులు, పరిశీలిస్తున్న ఏవో అనంతలక్ష్మి



పమిడిముక్కలలో వరికుప్పపై పరదా వర్షం నీటిలో మినుము



అగినపర్రులో దారులు తీస్తున్న కౌలురైతు తాతా శివయ్య

గుడివాడరూరల్: మిచాంగ్ తుపాను బుధవారం శాంతించింది. దీంతో పంటలను రక్షించుకునేందుకు రైతులు పొలాలకు పరుగులు పెట్టారు. గుడివాడ నియోజకవర్గంలో 14,254 ఎకరాల వరిపంట నీట మునిగి నష్టం వాటిల్లిందని వ్యవసాయశాఖ అధికారులు అంచనాకు వచ్చారు. పంట పొలాల్లో ఉన్న వర్షపు నీరును బయటకు తరలించేందుకు వ్యవసాయశాఖ అధికారులు డ్రైనేజీ, ఇరిగేషన్ అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపడతామని పేర్కొంటున్నారు. గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ మండలాల్లోని పొలాల్లో వర్షపు నీరు డ్రెయిన్లు, కాల్వల ద్వారా బయటకు తీసేందుకు ఉపక్రమిస్తున్నారు. గుడివాడ మండలంలోని మోటూరు, మల్లాయపాలెం, దొండపాడు తదితర గ్రామాల్లో వ్యవసాయశాఖ ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అధికారులు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో ముంపునకు గురైన పంట పొలాలను ఎంపీపీ కొడాలి సురేష్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పాలేటి చంటి, వ్యవసాయశాఖ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులు పరిశీలించారు. గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపట్టారు. పంట నష్టం అంచనాలను రూపొందించి ఉన్నతాధికారులకు అందజేస్తామని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు.

మొవ్వ: మండలంలో బుధవారం వాతావరణం పొడిగా ఉండటంతో రైతులు పంట సంరక్షణ పనుల్లో తలమునకలయ్యారు. మొవ్వ ఏవో కంచర్ల శివ ప్రసాద్ నుంచి సేకరించిన వివరాల మేరకు మండలంలో 24,591 ఎకరాల్లో వరి సాగు చేయగా..సుమారు 2473 ఎకరాల పంట పనలపై ఉందని, కోతకోయాల్సింది సుమారు 17,500 ఎకరాల మేర పొలం కోత కోయకుండా మిగిలి దీనిలో 15,663 ఎకరాలు చాపలా మారింది. సుమారు 4200 ఎకరాల్లో మిషన్‌ల ద్వారా కోసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించగా..సుమారు 750–800 మెట్రిక్ టన్నుల ధాన్యం మిగిలి ఉందని తెలిపారు.

పమిడిముక్కలలో 14 వేల ఎకరాల్లో నష్టం

పమిడిముక్కల: మండలంలో 20 వేల ఎకరాల్లో వరిసాగు చేయగా, 14 వేల ఎకరాల్లో పంట నష్టం ఏర్పడింది. పొలాల్లో నీటిని బయటకు తీయడం, నేలవాలిన పంటకు దారులు తీయడం, తడిచిన పనలను తిరగేయడం చేస్తున్నారు.

అన్నదాతకు అండగా ప్రభుత్వం..

అన్నదాతకు అండగా ప్రభుత్వం నిలుస్తుంది. తేమశాతం పరీక్షించి ఆర్బీకేల ద్వారా రైతు వద్ద నున్న ధాన్యమంతా తీసుకొంటున్నారు. ఆఫ్‌లైన్ విధానంలో ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నారు. 17 నుంచి 30 శాతం వరకు ఉన్నా ఆంక్షలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం తరలింపులో అధికారులు, ఆర్బీకేల సిబ్బంది రైతులకు సహకారం అందిస్తున్నారు.

గుడివాడరూరల్: మండలంలోని మల్లాయపాలెం, దొండపాడు, మోటూరు గ్రామాల్లో వ్యవసాయశాఖ ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, మండల వ్యవసాయశాఖ అధికారిణి బి.అనంతలక్ష్మి పంట పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి మాట్లాడుతూ పొలాల్లో వర్షపు నీరు బయటకు పోయేందుకు ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులతో చర్చించామని, వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యానికి కూడా ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

> **ఉప్పుద్రావణం చల్లాలి..**
>
> నేలమట్టం అయిన పంటను లేవనెత్తి 5నుంచి 6 దుబ్బులను కలిపి కట్టి ఉంచాలి. పొలాల్లోని నీరు బయటకు పోయేలా చేయాలి. తడిచిన వరికంకుల మీద 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలి. నిలువు మీద ఉన్న పంటకు కూడా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి.
>
> – గణేష్‌రెడ్డి, ఏఓ, పమిడిముక్కల



అగినపర్రులో మిల్లుకు తరలించేందుకు ధాన్యం లోడు చేస్తున్న కూలీలు



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ రమాదేవి



వరి పనలు ఆరబెడుతున్న రైతు



నేలవాలిన వరిని నిలబెట్టుకొనే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ గణేష్‌రెడ్డి



అగినపర్రులో తడిచిన ధాన్యం బస్తాలను ఆరబెట్టుకొంటున్న కౌలురైతు నాని





ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ కుమార్తె ప్రణవ వివాహం విజయవాడలో జరిగింది. పామర్రు, గుడివాడ ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (కొడాలి నాని) హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్

పంట పొలాల పరిశీలన

వానపాముల(పెదపారుపూడి): తుపాను కారణంగా మండలంలోని వానపాముల, వింజరంపాడు, తదితర గ్రామాల్లో పంటదెబ్బతిన్న పొలాలను బుధవారం వ్యవసాయాశాఖ ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ మండలంలో సుమారు 9 వేల ఏకారల్లో వరి పంట దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. పంట పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు తోడుకోవాలన్నారు. తడిసిన పనలు రంగు మారకుండా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. వ్యవసాయాధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ: దెబ్బతిన్న వరి పొలాలను మొవ్వ మండల అధికారు బృందం పరిశీలించి పలు పంట సంరక్షణా చర్యలు వివరించారు. తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఏడీఏ ఎస్.శ్యామల, ఏవో కే శివప్రసాద్‌లు మండల పరిధిలోని నిడుమోలు, చిన ముత్తేవి, కూచిపూడి, మొవ్వ, బార్లపూడి, నర్సన్నపాలెం గ్రామాల్లో పర్యటించారు. పొలాల్లో నిల్వ ఉన్న నీటిని చిన్న చిన్న చేడులు చేసి వెంటనే బయటకు తీయాలని, తడిచిన పంటల పై 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు. కోత కోయకుండా నేలకు ఒరిగిన పైరుని నాలుగైదు దుబ్బులను ఒకటిగా కట్టి నిలబెట్టాలని సూచించారు.

వర్షపు నీటి తరలింపునకు చర్యలు

కైకలూరు: మిచాంగ్ తుపానుతో చేరిన వర్షపు నీటిని తరలించే కార్యక్రమాలు శరవేగంగా జరుగుతోన్నాయి. నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఏలూరు జిల్లా జెడ్పీ సీఈవో సుబ్బారావు పర్యవేక్షణలో కైకలూరు రైల్వేగేటు సమీపంలో పుల్లవ డ్రెయిన్‌కు తూములు బుధవారం ఏర్పాటు చేశారు. రైలు పట్టాల కింద నుంచి పుల్లవ డ్రెయిన్ నీటిని తరలించే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని పరిశీలించారు. తహసీల్దారు బి.మురళీకృష్ణ, సూపరింటెండెంటు ప్రకాశరావు, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ రవికిరణ్, పంచాయతీ సిబ్బంది శ్యామలరావు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రం పరిశీలన..

కలిదిండి: మండలంలోని జెడ్పీహెచ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని డీఎల్‌పీవో చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. ఎంపీడీవో దినతేజ్ మాట్లాడుతూ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు పడమటిపాలెం సర్పంచ్ సాన మీనా సరస్వతి భోజనం ఏర్పాట్లు చేశారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పాము రవి కుమార్, కలిదిండి సర్పంచ్ మసిముక్కుల మారుతి ప్రసన్న, ఈఆర్‌పీడీవో రాజారావు పాల్గొన్నారు.

ఘనంగా సినీనటి సావిత్రి జయంతి

పామర్రు: నటి సావిత్రిని నేటి తరం నటులు ఆదర్శంగా తీసుకోవాలని పామర్రు వైస్‌ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి అన్నారు. స్థానిక శివరామ సినీ కాంప్లెక్సులో సినీనటి సావిత్రి జయంతి బుధవారం నిర్వహించారు. సావిత్రి చిత్ర పటానికి నివాళులర్పించారు. ది పామర్రు కళా పరిషత్ అధ్యక్షుడు నూతలపాటి త్రివిక్రమరావు, గౌరవ అధ్యక్షుడు పీఎంఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు దాసరి వెంకటరత్నం, డైరెక్టర్లు ఎం.హరిబాబు, వైఎస్ఎన్ ప్రసాద్, బి.కేశవరావు, చిన్నం ఆదినారాయణ, ఎస్ రామారావు, ఎస్.బెనర్జీ, వీ బుల్లియ్య, టీ సాయి బాబు, సుబ్బారావు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

జేసీ అపరాజిత సింగ్



రైతులకు ధైర్యం చెబుతున్న జేసీ, ఎమ్మెల్యే

అయ్యంకి(మొవ్వ): ముంపు ప్రాంతాలపై జిల్లా యాత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టిందని.. కృష్ణా జేసీ అపరాజిత సింగ్ పేర్కొన్నారు. బుధవారం అయ్యంకిలో నీట మునిగిన పంటలను జేసీ, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌తో కలిసి పరిశీలించి, రైతులకు అధైర్య పడవద్దని సూచించారు. జేసీ మాట్లాడుతూ పొలాల్లో నీటిని తొలగింపు చర్యలు చేపట్టామన్నారు. సబ్సిడీపై మినుము విత్తనాలు అందించే విధంగా చూస్తామన్నారు. ఐనంపూడి, నిడుమోలు డ్రెయిన్లను అధికారులు పరిశీలిస్తున్నారని, అడ్డంకులు తొలగించే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. డ్రెయిన్లలో అడ్డంకులు తొగించే చర్యలు చేపట్టామని తెలిపారు. మండల తహసీల్దార్‌లకు, ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఇబ్బందులు ఉంటే కలెక్టర్ కంట్రోల్ రూమ్ నంబరు 96520 14457కు తెలియజేయాలని సూచించారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతుని ఆదుకోవటం ప్రభుత్వం బాధ్యతని, ఆకరి గింజ వరకు కొనుగోలు చేయాలని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, సర్పంచ్ నాగనబోయిన సునీల్, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఏవో కే శివప్రసాద్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకు చర్యలు

పామర్రు: నియోజకవర్గంలో పంట నష్టాన్ని అధికారులతో అంచనా వేయించి రైతులను ఆదుకుంటామని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు, ఉరుటూరు, ఉండ్రపూడి, పోలవరం తదితర గ్రామాల్లో పొలాలను పరిశీలించారు. ఎమ్మెల్యే స్థానిక ప్రగతి కళాశాల వద్ద ఉన్న తూములు పూర్తి స్థాయిలో పూడుకు పోవడం వలన నీరు దిగువకు కదలడంలేదని స్థానిక రైతు లు తెలుపగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి నష్టాన్ని అంచనాలు వేయాలని అన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్‌ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, డ్రెయినేజీ శాఖ డీఈఈ కిరణ్‌బాబు, మండల తహసీల్దార్ వీవీ భరత్ రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడీఏ స్వర్ణలత, ఏవో శివనాగరాణి, అప్పిరెడ్డి పాల్గొన్నారు.

అసమానతలులేని సమసమాజమే లక్ష్యం

పామర్రు: అసమానతలు లేని సమ సమాజ స్థాపన కోసం తపించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కృష్ణా జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధక్షురాలు కైలే జ్ఞానమణి అన్నారు. అంబేడ్కర్ వర్ధంతిని పామర్రు ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి, స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు పీ రత్నకుమారి, కారుమంచి నాగమల్లేశ్వరరావు, సర్పంచ్ జీ విజయభారతి, ఉప సర్పంచ్ డి.బాల వెంకటేశ్వరరెడ్డి, కాకర్ల వెంకటేశ్వరరావు, డీడీ ప్రసాద్, మద్దుల సుబ్రమణ్యం, బి.అప్పిరెడ్డి, కూసం పెద వెంకటరెడ్డి,నందిరాజు, చిన్నం శ్రీనివాసరావు, పెయ్యల రాజు, నత్తా నాని, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్థంతి బుధవారం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు కె.ఆంజనేయ ప్రసాదు, చుండూరి శేఖర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, కృష్ణమోహన్, రమణకుమార్, వెంపటి సైమన్, అత్తాటి సాల్మన్, మామిళ్ల ఎలీషా, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వీరిశెట్టి నరసింహారావు, మాదాసు వెంకట లక్ష్మీ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక కోతిబొమ్మ సెంటర్ లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాదు, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా రాధాకృష్ణ, సభ్యులు ఈశ్వర వెంకటేశ్వరరావు, బొగ్గారపు తిరుపతయ్య, పి.సత్యన్నారాయణ, బి. కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



పామర్రులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జ్ఞానమణి, వైఎస్సార్ సీపీ నేతలు

- స్థానిక సీపీఎం కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు ఆర్‌సీపీ రెడ్డి, కొండ, టీజీ ప్రకాష్, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రటానికి ఎంపీడీవో సీతామహాలక్ష్మి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ రమణారావు, ఈవోపీఆర్డీ వి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని తోట్లవల్లూరు వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. పాములలంకలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శీలం రమేష్ నివాళులర్పించారు.

మండవల్లి: మండవల్లి సెంటర్‌లో బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి బుధవారం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ మెండా ఝాన్సీ, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, ఓబీసీ నాయకుడు ఎల్ శివాజీ, ప్రొఫెసర్ ఎస్ విజయ్‌కుమార్, సర్పంచ్ బి యేసోబురాజు, నాయకుడు మెండా సురేష్, బ్యాంకు మేనేజర్ దుర్గారావు, పి.యేడుకొండలు, పి. అభిష పాల్గొన్నారు.



పాములలంకలో...

ముదినేపల్లి రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాలు ముదినేపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో పీ మల్లీశ్వరి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. తహసీల్దార్ కే శ్రీనివాస్, మండల పరిషత్ ఏవో రమణబాబు, సుబ్బారావు పాల్గొన్నారు. బస్టాండు ఎదురుగా వైఎస్సార్ సీపీ నాయకుడు నిమ్మగడ్డ భిక్షాలు ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. సోమల వరప్రసాద్, పాగోలు విజయ్, దండేపూడి చిన్నీ, పల్లెం పుణ్యేశ్వరరావు, భూపతి రవీంద్ర, కోటే సునీల్, కారె సుమంత్, అంబేడ్కర్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.